ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.06.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు వారణాసిని సందర్శించి పిఎం కిసాన్ పథకం 17వ విడత ఆర్థిక సహాయం విడుదల చేస్తారు.
2. పశ్చిమబెంగాల్ లో న్యూ జల్ పాయ్ గురిలో కాంచన్ జంగా ఎక్స్ ప్రెస్ రైలు, గూడ్స్ రైలు ఢీ కొన్న ప్రమాదంలో బాధితులకు ప్రధానమంత్రి నష్టపరిహారం ప్రకటించారు.
3. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు తమ ఆరుగురు సభ్యుల యుద్ధ మంత్రివర్గాన్ని రద్దు చేశారు.
4. 18వ ముంబయ్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రికార్డు సంఖ్యలో 77 చలన చిత్రాలకు సంబంధించిన 840 దరఖాస్తులు దాఖలయ్యాయి.

------

## REV PM VARANASI WITH V/C

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిని ఈరోజు సందర్శిస్తారు. పీ.ఎం కిసాన్ పథకం 17వ విడత ఆర్థిక సహాయాన్ని నరేంద్ర మోదీ ఈరోజు వారణాసిలో విడుదల చేస్తారు. సుమారు 9 కోట్ల 26 లక్షల మంది రైతులు దాదాపు 20వేల కోట్ల రూపాయల మేరకు లబ్ది పొందనున్నారు. కృషి సఖులుగా శిక్షణ పొందిన 30వేల మందికిపైగా స్వయం సహాయ బృంద సభ్యులకు ప్రధానమంత్రి ధృవీకరణ పత్రాలు అందజేస్తారు. 2019 సంవత్సరంలో ఫిబ్రవరి 24న పీ.ఎం కిసాన్ పథకం ప్రారంభమైన సంగతి తెలిసిందే. అధిక

ఆదాయం కలిగినవారిని మినహాయించి మిగిలిన ఇతర రైతులకు వ్యవసాయం కోసం ఈ పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నారు. నాలుగు నెలలకు ఒకసారి 6 వేల రూపాయల చొప్పున ఏటా మూడు దఫాలుగా రైతులకు ఈ సహాయం అందిస్తున్నారు. కాగా ప్రధానమంత్రిగా 3వ సారి పదవీ బాధ్యతలు చేపట్టాక నరేంద్రమోదీ వారణాసిని సందర్శించడం ఇదే మొదటిసారి.

(NSD)

**PM-Train Accident**

పశ్చిమబెంగాల్ లో న్యూ జల్ పాయ్ గురి స్టేషన్ సమీపంలో నిన్న ఉదయం కాంచన్ జంగా ఎక్స్ ప్రెస్ రైలు, గూడ్స్ రైలును ఢీ కొన్న ప్రమాదంలో ఐదుగురు చనిపోవడం, మరో 30 మంది గాయపడ్డం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం గురించి నరేంద్రమోదీ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు జాతీయ సహాయ నిధి నుంచి రెండున్నర లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. కాగా మృతుల కుటుంబాలకు పది లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. గాయపడిన వారికి 2 లక్షల రూపాయల చొప్పున, స్వల్పంగా గాయపడిన వారికి 50 వేల రూపాయలు చొప్పున సహాయం అందిస్తామన్నారు. ఇలావుండగా ప్రమాద స్థలిలో సహాయ రక్షణ చర్యలు పూర్తయినట్లు రైల్వే బోర్డు చైర్మన్ సీఈవో జయవర్మ తెలిపారు. ఈ ప్రమాదంలో ఐదుగురు మరణించారని అన్నారు. సిగ్నల్స్ ను గమనించకుండా రైలు నడిపిన లోకో పైలట్, ఆయన సహాయకుడు కూడా ఈ ప్రమాదంలో చనిపోయినట్లు ప్రకటించారు. క్షతగాత్రులను సమీపంలోని ఉత్తర బెంగాల్ వైద్య కళాశాల ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు జయ వర్మ వివరించారు. కాగా రైల్వేల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ విధానాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పు పట్టింది. గత పది ఏళ్లలో కేంద్రం రైల్వేల నిర్వహణ విషయంలో శ్రద్ధ చూపలేదని కాంగ్రెస్

అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సామాజిక మాధ్యమంలో ఆరోపించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు.

(NSD)

**PM-AFRICA PRESIDENT**

దక్షిణాఫ్రికా రిపబ్లిక్ అధ్యక్షుడు సిరిల్ రమఫోసాకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. భారత్-దక్షిణాఫ్రికా దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టపరచే దిశగా కలిసి పని చేసేందుకు కృషి చేద్దామని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో ఒక సందేశంలో తెలిపారు.

- ఎన్ ఎస్ డి

**US- INDIA**

అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ భారత పర్యటన వల్ల రెండు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న బలమైన భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుతుందని, మరింత సంపన్నమైన ఇండో-పసిఫిక్‌ను సృష్టిస్తుందని ఆ దేశ అధ్యక్షభవనం పునరుద్ఘాటించింది. భారతదేశం, అమెరికాలు రెండూ పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా వర్ధిల్లుతున్నాయని వైట్ హౌస్ జాతీయ భద్రతా సమాచార సలహాదారు జాన్ కిర్బీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇరు దేశాలు ప్రత్యేకమైన స్నేహ బంధాన్ని కలిగివున్నాయన్నారు. అంతకుముందు, జేక్ సుల్లివన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి, వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారం, ముఖ్యంగా సృజనాత్మక, కీలకమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న పురోగతిని వివరించారు.

- ఎన్ ఎస్ డి

**ELECTIONS**

మహారాష్ట్ర, హర్యాణా, ఝూర్ఖండ్, జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ఇన్ ఛార్జీలను, కో ఇన్ ఛార్జీలను బీజేపీ నియమించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్ ఛార్జీగా నియమించారు. ఉపేంద్ర యాదవ్, అశ్వనీ వైష్ణవ్ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఇన్ ఛార్జ్ , కో ఇన్ ఛార్జ్ గా నియమితులయ్యారు. హర్యానా ఎన్నికలకు ఇన్ ఛార్జ్ గా ధర్మేంద్ర ప్రధాన్ , కో ఇన్ ఛార్జ్ గా బిప్లవ్ కుమార్ దేవ్ నియమితులు కాగా, శివరాజ్ సింగ్ చౌహాన్ జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఇన్ ఛార్జ్ **గానూ, హిమంత్ బిశ్వ శర్మ కో** ఇన్ ఛార్జ్ గానూ నియమితులయ్యారు.

\- ఎస్ ఎస్ డి

## ISRAEL-WAR CABINET

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు తమ ఆరుగురు సభ్యుల యుద్ధ మంత్రివర్గాన్ని రద్దు చేశారు. మధ్యేవాద ప్రతిపక్ష నాయకుడు బెన్నీ గాంట్జ్ , అతని మిత్రుడు గాడి ఐసెన్‌కోట్ రాజీనామా చేసిన ఒక వారం లోపే ఈ నిర్ణయం తీసుకున్నారు. గాజాలో హమాస్‌తో జరుగుతున్న యుద్ధానికి సంబంధించిన సున్నితమైన విషయాలు ఇప్పుడు ఒక చిన్న ఫోరమ్‌లో చర్చించబడతాయని మీడియా వార్తలను బట్టి తెలుస్తోంది. ఈ మంత్రివర్గం రద్దు అయినంత మాత్రాన, దీని ప్రభావం రక్షణ కమాండ్ వ్యవస్థపై ఉండదని ఈ సందర్భంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రతినిధి ఒకరు చెప్పారు. ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కు ఈ పోరాటం అనంతరం గాజాకు అవసరమైన ఒక ప్రణాళిక విషయంలో స్పష్టత లేకపోవడంతో ఆయన నాయకత్వంనుంచి గాంట్జ్ , ఐసెన్‌కోట్ లు నిష్క్రమించారు. అక్టోబర్‌లో యుద్ధం ప్రారంభమైన తర్వాత నెతన్యాహు నేతృత్వంలోని మితవాద సంకీర్ణంతో కలిసి జాతీయ ఐక్యత ప్రభుత్వంలో ఈ ఇద్దరు మాజీ సైనికాధికారులు చేరారు. అక్టోబరు 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై ఘోరమైన దాడికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్ సైన్యం గాజాలో హమాస్‌ను ధ్వంసం చేయడానికి ఒక సైనిక చర్యను ప్రారంభించిన సంగతి తెలిసిందే.

\- ఎస్ ఎస్ డి

**RUSSIA-NORTH KOREA**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ వారం ఉత్తర కొరియా రాజధాని ప్యోంగ్యాంగ్‌లో పర్యటించనున్నారు. కొరియా ద్వీపకల్పం, దాని వెలుపల ప్రాంతంలో భద్రతాపరమైన సమస్యలపై, ద్వైపాక్షిక సైనిక భాగస్వామ్యాన్ని సుస్థిరం చేయడంపై ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్-ఉన్, పుతిన్ తో  చర్చలు జరుపుతారన్న నేపథ్యంలో పుతిన్ ప్యోంగ్యాంగ్‌లో అధికారిక పర్యటన చేపట్టనున్నారని ఉత్తర కొరియా సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ తెలియచేసింది. ఉత్తర కొరియా, రష్యాల మధ్య సైనిక సహకారాన్ని మరింతగా పెంపొందించడం చాలా ఆందోళన కలిగించే విషయమని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు  పేర్కొన్నారు. 24 ఏళ్ల తర్వాత పుతిన్ ఉత్తర కొరియాలో పర్యటించనున్నారు. అంతకుముందు ఆయన 2000 సంవత్సరం జూలైలో ప్యోంగ్యాంగ్‌ను సందర్శించారు.

- ఎన్ ఎస్ డి

**77 Films**

18 వ ముంబై అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో రికార్డు సంఖ్యలో  77 చలనచిత్రాలకు సంబంధించి 840 దరఖాస్తులు దాఖలు అయ్యాయి. తొలిసారిగా దర్శకత్వం వహించిన దర్శకుల  30 చిత్రాలు, 12 విద్యార్థుల రూపొందించిన చిత్రాలు పోటీలో ఉన్నాయి. ఉత్తమ భారతీయ లఘు చిత్రానికి రజిత పతకంతో పాటు, ఐదు లక్షల రూపాయల నగదు అందజేస్తారు. 30 నిమిషాల లోపు ఉత్తమ భారతీయ లఘు చిత్రానికి రజిత పతకం తో పాటు మూడు లక్షల నగదు అందచేస్తారు.ఉత్తమ భారతీయ యానిమేషన్ చిత్రానికి రజిత పతకం, 3 లక్షల నగదు బహుకరిస్తారు. ఉత్తమ తొలిచిత్రానికి ట్రోఫీతో పాటుగా లక్ష రూపాయల నగదు అందజేస్తారు. ఉత్తమ విద్యార్థి చిత్రానికి ట్రోఫీతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి లభిస్తుంది. ఇండియా ఇన్ అమృత్ కాల్ అనే అంశంపై 15 నిమిషాల్లోపు ఉత్తమ లఘు

చిత్రానికి ట్రోఫీతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి అందిస్తారు. ఈ పోటీలో భారతీయ చలనచిత్ర రూపకర్తలు మాత్రమే అర్హులు.  కాగా నిన్న కొత్త ఢిల్లీలో జరగవలసిన ముంబయ్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం రెడ్ కార్పెట్ కార్యక్రమం రద్దయింది.

(NSD)

**IMD – WEATHER**

రానున్న రెండు రోజుల్లో ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాయవ్య దిశగా వీచే చలిగాలుల ప్రభావంతో క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది.  జమ్ము కశ్మీర్, ఉత్తర మధ్యప్రదేశ్, కోస్తాంధ్ర, రాజస్థాన్, విదర్భ, పశ్చిమ బెంగాల్లలో అక్కడక్కడ వడగాడ్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు సబ్ హిమాలయన్ వెస్ట్ బెంగాల్, అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర రాష్ట్రాల్లో రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షం కురవవచ్చని పేర్కొంది.

(NSD)

**RUSSIA-NORTH KOREA**

Russian President Vladimir Putin will visit Pyongyang this week. North Korea's Central News Agency announced Putin's plan to pay a state visit to Pyongyang amid concerns that he and North Korean leader Kim Jong-un will seek to cement the bilateral military partnership with security implications on the Korean Peninsula and beyond, . A US State Department spokesperson yesterday described deepening military cooperation between North Korea and Russia as a trend of great concern .This will be Putin's first trip to North Korea in 24 years. He first visited Pyongyang in July 2000, months after his first election when he met with Kim's father, Kim Jong Il, who ruled the country then.

**US-INDIA**

The White House has reiterated that the visit of US National Security Advisor Jake

Sullivan to India will further deepen the already strong partnership between the two countries and create a more prosperous Indo-Pacific. In a White House press briefing, White House National Security Communications Advisor John Kirby cited India and the US as the two oldest and largest democracies adding that they both share a unique bond of friendship. He further underscored Jake Sullivan's visit purpose, which is to expand key areas of cooperation between the two nations. Earlier, Sullivan called on Prime Minister Narendra Modi and briefed him on the progress in various areas of bilateral cooperation, particularly under the Initiative on Critical and Emerging Technologies.

**REV PM VARANASI WITH V/C**

Prime Minister Narendra Modi will visit his parliamentary constituency Varanasi today. Prime Minister will release the 17th instalment of Pradhan Mantri Kisan Samman Nidhi amounting to more than 20,000 crore rupees to around 9.26 crore beneficiary farmers. Aakashwani correspondent reports that.

**(V/C-SUSHIL TIWARI)**

***Whole kashi is eagerly waiting to welcome it's iconic representative who won their hearts third time. this is the first visit of Narendra Modi to Varanasi after after being sworn in as Prime Minister for third consecutive term and a grand welcome by the party workers is waiting for him. After arriving Kashi in the evening he will participate in PM Kisan Samman Sammelan in Mehandiganj area of Varanasi. PM Modi is also sheduled to meet few farmers at the Kisan Samelan and review their products. He signed his first file authorising release of 17th instalment of PM Kisan Nidhi reflecting the commitment of the government towards farmer welfare and the first big public appearance of prime minister is also focused on the issues of farmers. During the event, Prime Minister will grant Certificates to more than 30,000 women from Self Help Groups (SHGs) as Krishi Sakhis.Sushil Chandra Tiwari Aakashwani News Varanasi.***

Prime Minister is also sheduled to witness Ganga Aarti at Dashashwamedh Ghat. Later he will perform pooja and darshan at Kashi Vishwanath Temple. After a night stay in his constituency PM will depart next morning.

**PM-AFRICA PRESIDENT**

Prime Minister Narendra Modi congratulated President of the Republic of South Africa,

Cyril Ramaphosa on his re-election. In a social media post, Mr. Modi said that he looked forward to working with Mr. Ramaphosa to further strengthen the India-South Africa strategic partnership.

**ISRAEL-WAR CABINET**

Israel's Prime Minister Benjamin Netanyahu dissolved his six-member war cabinet, less than a week after centrist opposition leader Benny Gantz and his ally Gadi Eisenkot resigned. The sensitive issues about the war with Hamas in Gaza will now be discussed in a smaller forum, media reports said. A spokesman for the Israel Defense Forces (IDF) said that, as far as it was concerned, it would not affect the chain of command. Mr. Gantz and Mr. Eisenkot quit over the prime minister's leadership, including the lack of a plan for post-conflict Gaza. The two former military chiefs had joined a national unity government with Mr. Netanyahu's right-wing coalition days after the start of the war in October. The Israeli military launched a campaign in Gaza to destroy Hamas in response to an unprecedented attack on southern Israel on October 7, during which about 1,200 people were killed and 251 others were taken hostage.

JPG/NET/ 1745 Hrs

**UNION MINISTERS:**

Union Cabinet Minister Kishan Reddy and State minister Bandi Sanjay are all set to visit Telangana State on Wednesday. The Bharatiya Janath Party is making extensive preparations to welcome them, has this will be their first visit to the State after assuming their roles as Union Ministers. A grand rally is planned along with a meeting near the BJP party office. DESK 5

**IMD - WEATHER**

Heat wave to severe heat wave conditions are likely to continue over many parts of Uttar Pradesh, Himachal Pradesh, Punjab, Haryana and Delhi during the next two days. India Meteorological Department (IMD) has predicted that the heat wave conditions will gradually abate thereafter under the influence of approaching Western Disturbance towards Northwest India. It said, heat wave conditions is also likely over isolated parts of Jammu-Kashmir, north Madhya Pradesh and Coastal Andhra Pradesh, Rajasthan, Vidarbha and Gangetic West Bengal. On the other hand, the weather office has forecast heavy to very heavy rainfall over Sub-Himalayan West Bengal, Assam-Meghalaya during next three days. Light to moderate rainfall is also likely over Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura during next five days.

**77 FILMS TO COMPETE FOR THE RECOGNITION**

With a record-breaking 840 submissions, the 18th edition of the Mumbai International Film Festival - MIFF has 77 films contesting in the national competition. A remarkable 30 films by debutant directors and 12 student works have found their place amongst the contestants. Best Indian Documentary Film will receive a Silver Conch and a cash prize of Rs. 5 lakh. Best Indian Short Fiction Film, up to 30 minutes, will receive a Silver Conch and a cash prize of Rs. 3 lakh. The best Indian Animation Film will receive a Silver Conch and a cash prize of Rs. 3 lakh, whereas, the best Debut Film will receive a trophy and a cash prize of Rs. 1 lakh. Best Student Film will also receive a trophy and a cash prize of Rs. 1 lakh. A special category for the Best Short Film on "India in Amrit Kaal", up to 15 minutes, is open to Indian filmmakers only and this award will come with a trophy and a cash prize of Rs. 1 lakh. The jury members for the national competition this year include German film producer Adele Seelman (Das Weibe Rauschen, Alles auf die Siebzehn) Filmmaker Dr. Bobby Sarma Baruah (Mishing, Sonar Baran Pakhi), animator Munjal Shroff (Krish, Trish and Baltiboy) Film Producer Apoorva Bakshi (Delhi Crime) and German filmmaker Anna Henckel-Donnersmarck.<>**C.**